**పత్రికాప్రకటన** **కాకినాడ, సెప్టెంబరు 28, 2019.**

**జిల్లాలో ఇసుక కొరత వరదల మూలంగానే- కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి.**

జిల్లాలో ఇసుక కొరత లేదని, భారీ వర్షాల మూలంగా గోదావరి వరదల మూలంగా ఇసుక త్రవ్వకాలకు, రవాణాకు ఇబ్బందుల ఉన్నాయని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కాకినాడ కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కలక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజమండ్రి డివిజన్ లో 6, అమలాపురం డివిజన్ లో 12 , రామచంద్రపురంలో 4 ఇసుక రీచ్ లు ఉన్నాయన్నారు. వీటికి 2020 వరకు అనుమతులు ఉన్నాయన్నారు. వరద నీరు తగ్గిన వెంటనే ఇసుక సరఫరా పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. జిల్లాలో ఆన్ లైన్ ద్వారా 10,478 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం 682 ఆన్ లైన్ దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో నాలుగు వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి స్టాక్ పాయింట్ నుండి ఇసుక రవాణా చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గోదావరి బ్యారేజి ఎగువ భాగంలో డీసిల్టేషన్ ద్వారా 60 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను త్రవ్వడానికి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. దీని ద్వారా జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు కూడా ఇసుక పంపిణీకి అవకాశాలు ఏర్పడతాయన్నారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ కూడా ఆమోదం తెలిపిందన్నారు. అదే విధంగా పిచ్చుక లంక వద్ద కూడా నాణ్యమైన ఇసుక పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పాత్రికేయులకు వివరించారు.

**జిల్లాలో 9,820 గ్రామ సచివాలయ సిబ్బందికి కాల్ లెటర్ల జారీ – కలక్టర్**

గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటులో భాగంగా జిల్లాకు కేటాయించిన 13,097కు గానూ 9,820 మంది సిబ్బందికి కాల్ లెటర్స్ పంపడం జరిగిందని కలక్టర్ తెలిపారు. అర్హులైన అభ్యర్ధులకు అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసే సమయానికి చేసిన తప్పులను కూడా సరి చేసుకోవడానికి అభ్యర్ధులకు అవకాశం ఇస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటికే 2600 మంది అర్హులైన వారిని కౌన్సిలింగ్ నిర్వహించి నియామక పత్రాలు అందించడానికి సిద్ధం చేశామన్నారు. ఎఎన్.యం, మెడికల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు 138 మంది తమ విద్యార్హతలకు అదనంగా విద్యార్హతలుగా పరిగణించాలనే చేసిన విజ్ఞప్తిని అనుసరించి, ఈ ఉద్యోగాల తుది ఎంపిక ఇంకా చెపట్టలేదన్నారు. జిల్లాలో పూర్తి స్థాయిలో అందరికీ అక్టోబర్ 15 నాటికి నియామక పత్రాలు అందజేసి నూతన సచివాలయాలు పని చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కరప గ్రామంలో పైలాన్ ఆవిష్కరించి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రారంభిస్తారన్నారు. అదే రోజు జిల్లాలోని ప్రతి మండలోని ఒక్క గ్రామం, ప్రతి మున్సిపాలిటీలో ఒక వార్డులో సచివాలయం ప్రారంభించడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ కరపలో జరిగే బహిరంగ సభలో స్వచ్ఛ భారత్ అవార్డు ప్రధానం జరుగుతుందన్నారు.